




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 28 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


# గంగమ్మ ఒడికి గణనాధుడు

**పండుగల్ని ఘనంగా జరుపుకోవాలి**
**అన్ని కులాలకు, మతాలకు ప్రభుత్వం గౌరవం**
**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ**
**సార్వత్రిక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి**



**9 రోజులుగా పూజలందుకున్న గణనాధుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. జిల్లాలో గణేష్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రతి వీధిలోనూ గణనాధుడు కొలువయ్యాడు. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులంతా భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానాలు నిర్వహించారు. 9 రోజుల పాటు జిల్లాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఎంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు భారీ బందోవస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలూ తీసుకున్నారు. మున్నేరు వద్ద గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాలను కలెక్టర్ గౌతమ్, సీపి విష్ణు ఎస్.వారియర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.**




**ఖమ్మం, సెప్టెంబర్ 27(మనం బ్యూరో) :** ప్రజలు అన్ని పండుగలను ఘనంగా జరుపుకోవాలి అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం గణేశ్ నిమజ్జనం వేడుకల్లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహాలను అధికారిక లాంఛనాలతో చేపట్టిన సార్వత్రిక నిమజ్జనంను త్రీ టౌన్ లోని గాంధీ చౌక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వేదిక వద్ద మంత్రి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు, మతాలను గౌరవిస్తూ ఆయా పండుగలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ అన్న విధంగా తెలంగాణ రాష్ట్రం గంగ జమున తేహాజీబ్ లా అన్ని మతాలు అన్నదమ్ముల వలె కలిసి ఉంటారని అన్నారు. ఖమ్మం ఎంతో ప్రశాంతకరమైన వాతావరణంకు మారు పేరని ఇక్కడ ప్రజలంతా ఒక్కటే అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించిన స్తంభాద్రి ఉత్సవ సమితి నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిమజ్జన తీరును నిమజ్జన ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఎక్కడ అపశృతులు లేకుండా జాగ్రత్తలు వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఇప్పటికే అన్ని నిమజ్జన కేంద్రాలలో ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, వారికి అభినందనలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని ప్రోత్సహించి, పూజించాలనే ఆకాంక్షతోనే స్థంబాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక మండపాలకు పువ్వాడ ఫౌండేషన్ తరుపున విద్యుత్ చార్జీలు, పోలీస్ పర్మిషన్ ల నిమిత్తం రూ.4 లక్షలు చెల్లించామన్నారు. వచ్చే ఏడాది నుండి పూర్తి స్థాయిలో మట్టి వినాయకుడినే ప్రతిష్టించి ఆరాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అన్ని పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. వేలాది మంది పాల్గొనే 6లో..

# గ్రామ స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యం

**కేసీఆర్ తో తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన**
**కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆకలి చావులు కరెంటు కోతలు నీటి కష్టాలు మిగులుతాయి**
**రోడ్ల భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రం సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన చూసి అధికారంలో ఉన్న బిజెపి ఎంపీ లే మెచ్చుకుంటున్నారని గ్రామ స్వరాజ్యం అంటే తెలంగాణ రాష్ట్రాన్ని చూపిస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సుమారు 10 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కు పిండిప్రోలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మొదట గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన పువ్వాడ అనంతరం పిండిప్రోలు నుండి చిల్కకోయిలపాడు సీరోలు అంతర్ జిల్లా రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పరితపించిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మొదట అయినా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ తాత మధు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావట్లేదని అన్నారు మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంటు కోతలు ఆకలి చావులు నీటి కష్టాలు మొదలవుతాయని 6లో..



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, సెప్టెంబర్ 27(మనం బ్యూరో) :** మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ పై గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ లు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే లు బానోత్ హరిప్రియ నాయక్, రాములే నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పోలీసు కమీషనర్ విష్ణు వారియర్, సుడా 6లో..

## దమ్మపేటలో మహా అన్నదానం

**దమ్మపేట, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో హై స్కూల్ ఎదురుగా ఏం చేసి అన్న శ్రీ విఘ్నేశ్వర నవరాత్రులు సందర్భంగా కమిటీ వారు ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 4,000 మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు తదనంతరం కమిటీ వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణకుంభం స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు గుడిమెట్ల ముక్తేశ్వరరావు భీమవరపు శ్రీనివాసరావు గుడిమెట్ల నాగేశ్వరరావు చిన్న శెట్టి సత్యనారాయణ యార్లగడ్డ బాబు సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు ఉదయగిరిశివ కృష్ణమోహన్ జ్ఞాన దృష్టి రమేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా జలగం జగదీష్ పుట్టినరోజు వేడుకలు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామిరెడ్డి రామకొండ రెడ్డి హాజరైనారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపి రమణారెడ్డి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు మండల మైనార్టీస్ సేల్ అధ్యక్షుడు సాధిక్ భాష, టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, టౌన్ యూత్ ప్రెసిడెంట్ భూక్య కృష్ణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, ఉపాధ్యక్షుడు , మండల నాయకులు చుకుపల్లి బాలాజీ, సాని కొమ్ము శంకర్ రెడ్డి, మేకల సతీష్, బాలి శ్రీహరి, భూక్యా చిరంజీవి, కనుకు వెంకటేశ్వర్లు, బొబ్బిలి, గుల్మహ్మద్, రెడ్డిపోగు రవి,ఈశ్వర్, శివరామకృష్ణ, పంగి సురేష్, జీనుగు దాసు, కవులూరి వీరయ్య,ఖాదర్, ధార కార్తీక్, అరుణ్ ప్రసాద్, రాయల్ నాగేందర్, పార్టీ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, సెప్టెంబర్ 27( మనం న్యూస్ ) :** భద్రాచలంలో భగవాన్ దాస్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లా వెంకట్రావు విచ్చేసి స్వామి వారి పూజలు అనంతరం అందరూ చల్లగా ఉండాలి పాడిపంటలు మంచిగా పండాలని స్వామివారిని వేడుకొన్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి పూలమాలతో స్వామివారి ఉత్సవ కమిటీ యువకులు అధిక సంఖ్యలో కాలనీవాసులందరికీ తెలియజేయడం జరిగింది.



## ఐటిసి సిఎస్ఆర్‌తో మరో వాటర్ ట్యాంక్ నిర్మాణం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామ పంచాయతీ లో గల ఐ టి సి పేపర్ కర్మాగారం యాజమాన్యం పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి సిఎస్ఆర్ నిధులనుండి 50 లక్షల రూపాయలతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం అతి త్వరలో జరగబోతున్నదని తెలియజేశారు.వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడానికి గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఎంతగానో కృషి చేశారు. ఈ వాటర్ ట్యాంకు ద్వారా యాదవ బజార్, పాండవ బస్తి, రామాలయం వీధి, అంబేద్కర్ కాలనీ మరికొన్ని ప్రాంతాలకు నీటి సమస్య నుంచి విముక్తి కలుగుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు ఐటీసీ యాజమాన్యానికి .గ్రామ ప్రజలు నాయకులు దన్యవాదాలు తలెఇపారు.

## వినాయక విగ్రహాలకు రూటు మార్గదర్శకాలు

**బుర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** బుర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో గల ప్రధాన కూడలి లో స్థానిక పోలీసులు వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు కు గణపతి నిమజ్జనానికి వెళ్లే దారుల వివరాలను రూట్ మ్యాప్ ద్వారా తెలియజేస్తున్నారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సీల ను సెంటర్లో ఏర్పాటు చేశారు .గణేష్ నిమజ్జనానికి వెళ్లేవారు ఆ రూటు మ్యాపు ఫాలో అవుతూ నిమజ్జన యాత్ర చక్కగా చేసుకోవాలని నిమజ్జన అనంతరం సురక్షితంగా ఇంటికి వెళ్లలని సూచించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు

**మణుగూరు సెప్టెంబర్ 27 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు సింగారం పంచాయతీ పరిధిలోని పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఏర్పాటులో తొలి మలి దశ ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించి చురుగ్గా పాల్గొన్న సందర్భాలలో తన మంత్రి పదవులు తునప్రాయంగా వదిలేసిన మహానేత ప్రత్యేక తెలంగాణ కోసం తన చివరి తుది శ్వాస వరకు పోరాటం చేసిన మహనీయుడు బహుజన నాయకుడు స్ఫూర్తి ప్రదాత. అదేవిధంగా తాను ఉంటూ ఉన్న స్థలాన్ని కూడా ఉద్యమ సమయంలో ఆఫీస్ కి అవసరం ఉందని గ్రహించి దానం చేసిన గొప్ప సంఘసంస్కర్త ఆయన స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని వారి అడుగుజాడలలో నడవాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు బ్రెడ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు మహేశ్వరపు రమేష్, సెక్రటరీ కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి నరసింహారావు, ఎనగాల వెంకన్న, తుమ్మ లక్ష్మీనారాయణ, గుండ్ల వెంకటేశ్వర్లు జీవి తాటి సత్యనారాయణ, సిరిపురం కోటేశ్వరరావు ,జాగరపు కనకయ్య, వనం శ్రీనివాస్, ఆమంచి సత్యనారాయణ, దాసరి విశ్వేషం, పున్నం పెద్ద వెంకటేశ్వర్లు, చాడ శ్రీనివాస్, దాసరి స్వామి, గుండా సత్యనారాయణ, జాగీరపు చంద్రశేఖర్, ఈ ఎన్ టి డాక్టర్ నరేష్ , సూపర్వైజర్ సిద్దెల తిరుమలరావు ,కుల బంధువులు పాల్గొన్నారు.



## గడపగడపకు ప్రచారం ప్రారంభించిన టిపిసిసి సభ్యులు సున్నం నాగమణి

**దమ్మపేట, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** ఏఐసీసీ ,టిపిసిసి , సీఎల్పీ , డిసిసి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మల్కారం. గ్రామంలో మద్దిశెట్టి సత్య ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన, సున్నం నాగమణి జడ్పిటిసి ములకలపల్లి మరియు టిపిసిసి మెంబర్ ఆధ్వర్యంలో అభయ హస్తం 6 కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు గడపగడపకు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సున్నం నాగమణి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కుఒక అవకాశం ఇద్దాంహస్తం గుర్తుకే ఓటేద్దాంగడపగడపకు వెళ్లి అభయ హస్తం 6 కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు పంచుతూ .. పార్టీ అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పడంతో పాటు కార్డులు అందినట్లు గా రసీదులు తీసుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు తదనంతరం అంగన్వాడి టీచర్లకు ఆశా వర్కర్లకు సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతోనే అంగనవాడి వర్కర్లను ఆశ వర్కర్లను పర్మినెంట్ వర్కర్లుగా గుర్తించడం జరుగుతుందని ఆమె తెలియజేశారుఈ కార్యక్రమంలో..శ్రీరాముల ప్రసాదు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. బుద్దే కోటేశ్వరరావు నాయుడు శ్రీను . ఎంపీటీసీ మల్కారం. తుమ్మ రాంబాబు అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పొదిలి జ్యోతి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి.సొంగ ఏసుమణి దమ్మపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముష్టిన, శిరీష అశ్వారావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుచీకటి శ్రీనివాసరావు జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బ్యాడ్జీలతో ర్యాలీ

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 27( మనం న్యూస్ ):** మండలం నందు ఖమ్మం పార్లమెంటు టిడిపి పార్టీ ఇంచార్జిగారైన డాక్టర్ రావ్ు నాథ్ న్, అశ్వారావుపేట టిడిపి పార్టీ అభ్యర్థి అయిన కట్రాం స్వామి దొర ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలం లో ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అక్రమ అరెస్టులు నిరసనగా అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దారబోయిన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరెస్టులకు నిరసన ర్యాలీకి సంఘీభావం తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండల కేద్రంలో ర్యాలీ చేస్తూ నినాదాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కి అక్రమంగా అరెస్టు చేసినందుకు టిడిపి, కాంగ్రెస్, పార్టీ ఉమ్మడిగా అరెస్టుల్ని కొండించారు.అలాగే ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి రామారావు నార్లపాటి శ్రీనివాస్ వలి పాషా, తాటి ఎర్రం నాయుడు, కేసరి విజయ్, ధారబోయిన రమేష్, చల్ల పుల్లయ్య, అంజి, బన్నీ శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా పుల్లయ్య,పెట్లం ఉప్ప సర్పంచ్ తాటి రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పునేం వెంకటేశ్వర్లు(దమ్మపేట),సీనియర్ నాయకులు కొండ్రు రామకృష్ణ, కొండ్రు రాములు, సున్నం జయరాజ్, ఉకే శివ, వాగ్గేల సందీప్, తదితరులు పాల్గొన్నారు.







## మెయిన్ రోడ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**అన్నపురెడ్డిపల్లి : సెప్టెంబర్ 27:(మనం న్యూస్ ):** మండల పరిధిలో అబ్బూగూడెం గ్రామంలో గణేష్ యూత్ అధ్వర్యంలో 10వ రోజు భుధవారం గణనాథుడికి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ అన్నదాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. .ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్రీ వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ బాలాజీ మరియు గణేష్ యూత్ సభ్యులు ఆకుల నాగేశ్వరావు, లంకా రాము, గుడిమెట్ల ఉపేందర్, మరకాల లక్ష్మారెడ్డి, కొనకాల పుల్లారావు, కొనకాల మాధవరావు, గుడిమెట్ల లక్ష్మయ్య, గుడిమెట్ల నాగయ్య, తల్లాడ వినోదు, తుంపూరి శ్రీకాంత్,ఓరుగంటి హుస్సేన్, వడ్డెబోయిన సీతారాములు, కళ్లెం శ్రీను, బాలాగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

## పేద ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండ న ని మండలం లో ప్రజా సమస్యలను పరిష్కరించాల నీ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామం లో గ్రామ స్ధాయి సమావేశం వీరబోయిన నాగన్న అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కొట్లాడేది ఎర్రజెండా అని మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని వాటి పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించినట్లు ఆయన అన్నారు తిరుమలాయపాలెం మండలంలో భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపటానికి వచ్చినటువంటి ప్రాజెక్టు ఎనిమిది గ్రామాలకు పైగా లింకు కాలువలు లేక చెరువులు నిండని పరిస్థితి ఉందని ఎన్నిసార్లు అధికారులు దృష్టికి ప్రజాప్రతిని పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు అట్లాగే మండలంలో వెయ్యి మంది పైగా కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే కొత్త పెన్షన్లు మంజూరు కావడం లేదని అట్లాగే ధరణిలో పట్టా పుస్తకాల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొని రెండు వేల మంది రైతులు ఉంటే ఇంతవరకు పట్టా పుస్తకాలు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు ఏ అట్లాగే కొత్త రేషన్ కార్డులు మంజూరు కాకపోవడం వల్ల ప్రభుత్వం ప్రకటించే స్కీములలో రేషన్ కార్డు అడగడం వల్ల పడరాన్ని పాట్లు పడుతున్నారని ఆయన అన్నారు అట్లాగే అజ్మీర తండా దగ్గర నిర్మించినటువంటి కొత్త బ్రిడ్జిని



ప్రారంభించకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పడకల హాస్పటల్ అని చెప్పి ఇంతవరకు దాని అప్గ్రేడ్ చేయకుండా పట్టించుకోవటం లేదని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలని ఎప్పటినుంచో పోరాటం చేస్తున్న పట్టించుకోవటం లేదని పబ్లిక్ టాయిలెట్ లేక మండల కేంద్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ అన్ని సమస్యలను పట్టించుకోకుండా ఆర్థిక అరాచకత్వం పేరుతో ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికే నా ప్రజా సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలని లేనియెడలో మండలంలో ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తూనే ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొత్తపల్లి వెంకన్న నాగాటి సురేష్ శాఖ కార్యదర్శి గుండాల వెంకన్న కొత్తపల్లి మధు ప్రభాకర్ పరిపూర్ణ చారి వీరబోయిన తదితరులు పాల్గొన్నారు

# పిడుగు బాధితులను ఆదుకోవాలి

## పరామర్శించిన న్యూ డెమోక్రసీ నేతలు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** ప్రకృతి వైపరీత్యం వలన మంగళవారం నాడు వ్యవసాయ కూలీలు తమ రోజువారి పని కోసం వెళ్లి కూలి పని చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా ఉరుముల మెరుపులతో పిడుగు పడటం వలన 8 మందిరి స్ప్రృహ కోల్పోవడం జరిగింది వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వారిని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా బృందం పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారు మాట్లాడుతూ పిడుగు పడిన బాధితులకు ప్రభుత్వా మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారికి ఎలాంటి ప్రాణహాని లేకుండా మెరుగైన వైద్యం అందించి వారికి మనోధైర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు ఈ రోజు ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పిడుగు బాధితులు మద్ది



వరమ్మ, గోకినపల్లి సావిత్రి, వల్లపు మంగతాయి, వనపర్తి ధనమ్మలను పరామర్శించటం జరిగింది వారితో మాట్లాడుతూ వారికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. వారిని పరామర్శించిన వారిలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గోకినపల్లి రమేష్ పరామర్శించారు.

### గూగులమ్మకు భోగ్ పెడదాం

గూగులమ్మ నీకు రజతోత్సవ జన్మదిన శుభాకాంక్షలమ్మా
నేడు నీవు లేక మేము లేవమ్మా
కోటి ప్రశ్నలకు సమాధానమిచ్చే కల్పవల్లివి నీవు
సృష్టి రచయిత భగవంతుడైతే
– సమాచార సృష్టి రచయితవి నీవేనమ్మా
నీవు లేని మమ్మల్ని ఊహించలేమమ్మా
నిన్నెంచి – ఎన్నెన్ని వెతికినా
– అన్నెన్ని వెంటనే అందించే అంబుల పొదివి నీవమ్మా
నీ రాక సాధారణమే కానీ
– నీవు వేసిన ముద్ర అసాధారణమమ్మా
నేడు పదవిచ్చినా పదవూడినా కారణం నీవేనమ్మా
విద్యార్థుల కాపీలకు – జనాల కాఫీలకు
– దారి చూపే ప్రియదర్శిని నీవేనమ్మా
జై గూగుల్
జై జై గూగుల్!
జయహో గూగుల్!!
జయ జయహో గూగుల్!!!!
– (గూగుల్ ప్రస్థానం మొదలై తో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రజతోత్సవం జరుపుకుంటున్న ప్రత్యేక సందర్భంగా రాసిన కవిత)

**– కరివేద వెంకటేశ్వరరావు**






# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డా.కోట రాంబాబు

**మధిర, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** వంగవీడు గ్రామంలో చెరుకూరి సురేష్, సలోమి దంపతుల కుమార్తెల ఓణీల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహూకరించారు.అనంతరం అదే గ్రామంలో కస్నా నాయక్ తల్లి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు వెంట గ్రామ ఎంపిటిసి ఐలూరి రామకోటమ్మ , బండి వెంకటేశ్వర్లు , ఐలూరి జనార్ధన రెడ్డి , ఓబుల లలిత , ఓబుల లక్ష్మారెడ్డి , ఓబుల ప్రతాప్ రెడ్డి , సిద్ధిపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

# బాలింతను నడిరోడ్డుపై వదిలేసిన అమ్మఒడి వాహనం డ్రైవర్

## మేము మనుషులమే మావి ప్రాణాలే అంటున్న ఎస్టీ కాలనీవాసులు

## ఆదివాసి మహిళలు అంటే అంత చులకన ?

## గిరిజనుల బ్రతుకులు మారేది ఎన్నడు...?

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ పురం ఎస్టి కాలనీ నివాసులైన ఆదివాసి మహిళ మూడు రోజుల క్రితం భద్రాచలం గవర్నమెంట్ హాస్పటల్లో ఒక బిడ్డకు జన్మనిచ్చింది.ఈరోజు సుమారు నాలుగు గంటల సమయంలో ఆదివాసి మహిళను డిశ్చార్జి చేయగా అమ్మఒడి వాహనంలో వాళ్ళ గ్రామమైన సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీలో దించాలని వాహనంలో తీసుకొని ఎస్టి కాలనీకి వెళ్లే దారి బురద మయంగా ఉంటది అని అమ్మ ఒడి వాహనం డ్రైవర్ రోడ్డుపైనే వదిలేసి వెళ్లడని ఆ బాలింత భర్త వాపోయాడు.ఎస్టి కాలనీకి వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఆ చంటి బిడ్డని వేసుకొని బాలింత రెండు కిలోమీటర్లు నడవగలదా ? నడిచి వెళ్లిన బాలింతకు జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.? అంటున్న కాలనీ వాసులు.



# మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 27 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ( ప్రభుత్వం సివిల్ హాస్పటల్) 29:9:2023 శుక్రవారం మెగా హెల్త్ క్యాప్ నిర్వహించనున్నారు. బూర్గంపహాడ్ మండల ప్రజలు అందరు కూడా హెల్త్ క్యాంపులో తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోగలరు అలాగే హెల్త్ క్యాంపు లో గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్స్ మరికొందరు ప్రత్యేక నిపుణులైన డాక్టర్లు వస్తున్నారు. మండల ప్రజలు హెల్త్ క్యాంప్ ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపహాడ్ ఆసుపత్రి ప్రధాన వైద్యులు. డా నవీన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటు ఆయుష్మాన్ భారత్ కార్డు రిజిస్ట్రేషన్ కూడా ఆస్పత్రి ఆవరణలో చేయడం జరుగుతుంది మండల ప్రజలు ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కోసం తమ రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని ఆసుపత్రి ప్రధాన వైద్యులు. డా నవీన్ కుమార్ మండల ప్రజలకు తెలియజేశారు.




# ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా నిమ్మల

**ఏన్కూరు, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** ఏన్కూరు మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా రేపల్లెవాడ గ్రామానికి చెందిన నిమ్మల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్ నరసింగ్ రావు నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. నిమ్మల నాగేశ్వరరావు యూత్ కాంగ్రెస్ లో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు యడపల్లి సంతోష్ కు, రాష్ట్ర ఓబిసి విభాగం కోఆర్డినేటర్, నాచారం దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజుకు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని నాగేశ్వరరావు తెలిపారు. ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.



# శ్రీ అభయ టౌన్ షిప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 27(మనం న్యూస్) :** శ్రీ అభయటౌన్షిప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశిశ్యులతో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి, పండగ వాతావరణం ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆటపాటలు నిర్వహించి బహుమతులు ఇచ్చి వాళ్ళను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్ ,రవికుమార్ ,శ్రీదర్ సైదా,శివ, రవీందర్ రెడ్డి,శ్రీదర్, శ్రీకాంత్, తీర్థచారి, వెంకట్, శ్రవణ్, నిఖిల్, శ్రీకాంత్ వర్మ పాల్గొన్నారు.....



# ప్రభుత్వ పథకాలన్నీ అధికార పార్టీ కార్యకర్తలకే మంజూరు




**ఎర్రుపాలెం, సెప్టెంబర్27 ( మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో అనర్హులకు చోటు కల్పిస్తూ వారు ఏర్పాటు చేసిన నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ కార్యకర్తలకు పథకాలను మంజూరు చేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవన నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీ, మైనార్టీ బందులు, గృహలక్ష్మి పథకాలలో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ మార్గ దర్శకాలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఎంపిక లో అవకతవకులు చోటు చేసుకుంటు న్నాయని గ్రామాలలో అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే పథకాలను ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో అధికార పార్టీ నాయకులు చెప్పిన పేర్ల లిస్టు తయారు చేస్తున్నారని అన్నారు. గతంలో మధిర నియోజవర్గ శాసనసభ్యులుగా కొనసాగిన బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్ట వెంకట నరసయ్య లు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను వారికి అందజేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో గట్టెక్కటానికి ప్రభుత్వం రూపొందించిన మార్గ దర్శకాలను తానే ఉల్లంఘిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఫలాలను గ్రామాల లో ప్రతిపక్షాలకు చెందిన నాయకులకు ఏర వేసి వలలో వేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అనర్హులకు తాయి లాలు వర్తింపజేసి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాలకు ఊ తమిస్తున్నారని అన్నారు.ఎన్నికలలో లబ్ధి పొందాలని దురాలోచనతో సర్కారు తమ ప్రయత్నాలకు పదును పెడుతుందని విమర్శించారు. అర్హులకు అందించవలసిన పథకాలను అనర్హులకు ప్రకటిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేయవలసి వస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, రామిశెట్టి సురేష్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా

## నూతనంగా గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన కాశి మల్ల మహేందర్ నాథ్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వల్లే రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని హస్నాబాద్ గ్రామ శాఖ కార్యదర్శిగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాశి మల్ల మహేంద్ర నాథ్ అన్నారు. నా మీద ఎంతో నమ్మకంతో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న మండల నాయకులు కొవ్వూరు సత్తిరెడ్డి కొత్త వెంకన్న సూచన మేరకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ ఎదుగుదలకు హార్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు ఎవరు ఆపలేరని పాలేరులో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఏ కుటుంబంలో ఆపద వచ్చిన నేనున్నానంటూ వచ్చి దానం చేసే దాన కర్ణుడు మన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అని అన్నారు. గ్రామంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఏ బాధ్యతను అప్పజెప్పిన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న గ్రామ అధ్యక్షుడు కొత్త వెంకన్న మండల నాయకులు కొవ్వూరు సత్తిరెడ్డి బండారు పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్);** ఎరువులు ఎమ్మార్పీ దొరికే అందించాలని వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకు వి బాబు రావు అన్నారు. బుధవారం కారేపల్లి మండలంలోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. మండలంలోని ఎరువులు, పురుగుమందుల డీలర్లతో మాట్లాడారు. ఇందులో భాగంగా ఎరువులు అయినటువంటి యూరియాను ఎమ్మార్పీ ధరకే అమ్మకాలు జరపాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతి లేనటువంటి బయో ఉత్పత్తులను విక్రయిస్తే చట్టప పరమైన చర్యలు ఉంటాయన్నారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలన్నారు. అనంతరం కారేపల్లి, మాదారం బ్యాంకులను సందర్శించి రుణమాఫీ పొందినటువంటి రైతుల వివరాలు పరిశీలించారు. రైతులందరూ తమ వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేయించుకోవాలి. వ్యవసాయ రుణమాఫీ పొందినటువంటి రైతులు సంబంధిత బ్యాంకు సంప్రదించి వారి యొక్క రుణాలను రెన్యువల్ చేయించుకోవాలన్నారు. బ్యాంకులు, వ్యవసాయ శాఖ కలిసి రైతులు అవగాహన కల్పించి రైతుల యొక్క వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేస్తూ వారికి పంటల సాగు కి డబ్బులు అందించవలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు రుణమాఫీ మీద సందేహాలు ఉన్నటువంటి రైతులు వారి యొక్క ఆధార్ కార్డు తోటి వ్యవసాయ విస్తరణ అధికారులు కానీ వ్యవసాయ అధికారులు కానీ కలవాల్సిందిగా కోరారు. ఇప్పటివరకు మండలంలో 2914 మంది రైతులకు 18 కోట్ల 31 లక్షల రూపాయలు రుణాల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దివ్య, షాహిన్, నరేష్, ప్రకాశం, ప్రమీలపాల్గొన్నారు.

# పాఠశాల విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ బంగారుమయం



**మధిర, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్రవిద్యాశాఖ ద్వారా ప్రమోషన్ పై మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలకు ప్ర ధా నో పా ధ్యా య ు లు గా పదవీభాధ్యతలు చేపట్టిన చెరుకూరి శ్రీహరి, పాఠశాల 6వ తరగతి విద్యార్థి పూల జస్వంత్ జన్మదినసందర్భంగా వారి తల్లితండ్రులు ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేసిన సందర్భంగా అభినందనలు తెలియజేసారు.ప్రాథమిక స్థాయి నుంచే భవిష్యత్ చక్కగా తీర్చి దిద్దుకోవటానికి పునాదిగా భావిస్తూ ముందుకు సాగాలని కోరారు. జన్మదిన వేడుకలకు ఆడంబరంగా ఖర్చు చేయకుండా అన్నదానం చేసిన పూల జస్వంత్ తల్లితండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. చిన్ననాటి నుంచే సహాయం చేయడం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పూల జస్వంత్ తల్లితండ్రులు పూల పాండురంగారావు, రాజేశ్వరి, రోహిత్, తాతయ్య, నానమ్మలు పూల వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, బంధువులు రేణుక వీరాంజనేయులు శ్రీ కళ, శ్రీ సారిక, శ్రీయజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో ఘనంగా మాతృశ్రీ గణేష్ నిమజ్జనం





**ఖమ్మం సెప్టెంబర్ 27( మనం న్యూస్):** ఖమ్మం రాపర్తి నగర్ ఈ ఏరియాలో బుధవారం నాడు 58 వ డివిజన్ పరిధిలోగల రామాలయ సెంటర్ రమణగుట్ట ప్రాంతంలో మాతృశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్టించిన పార్వతీ పుత్రుని విగ్రహ నిమజ్జన యాత్ర కార్యక్రమం భక్తి పారవశ్యం ఉట్టిపడేలా ఏకరూప కాషాయ వస్త్రాలు ధరించి కార్యక్రమాన్ని నిర్వహించినారు. మేళతాళాలతో డీజే పాటలతో అత్యంత సంబరంగా రమణ గుట్ట ప్రాంత మహిళల నృత్యాలతో సూపరులను ఆకట్టుకునే విధంగా కొనసాగిన నిమజ్జన యాత్ర మాతృశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నాయకుడు కొరివి నరేంద్ర (కన్న) ఆధ్వర్యంలో వాడవాడలా తిరుగుతూ 'జై బోలో గణేష్ మహారాజ్ అనే నినాదాలతో పట్టణం దద్దరిల్లే విధంగా యువకులు కోలాహాలంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన యాత్రని శాంతియుతంగా కొనసాగించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు మాతృ శ్రీ గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నయాబజార్ మున్నేరులోపూర్తి చేసినారు. ఈ సందర్భంగా కమిటీ ప్రముఖ బాధ్యులు కొరివి నరేందర్ మాట్లాడుతూ వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు అన్ని విధాలుగా సహకరించిన ఖమ్మం ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, మరియు విగ్రహబహూకరణ దాత ఎస్పీ ప్రసాద్, మాకు అన్ని రకాలుగా గౌరవ సలహాదారుడుగా వ్యవహరించిన సాయిన్న కి , ఆర్థికంగా తోడ్పాటు అందించిన పెద్దలందరికీ, మరియు అన్ని రకాలుగా సహకరించిన రామనాగుట్ట ప్రాంత యువకులందరికీ, పూజా సమయాలలో సహాయం చేసిన మహిళలందరికీ పేరుపేరునా కొరివి నరేందర్ ధన్యవాదాలు తెలియజేశారు మునుముందు కూడా ఇలాగే సహకారం అందిస్తారని. వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్ నరేష్, ప్రభాకర్, ఉపేంద్ర, ఇర్రి రవి, నరసింహ, శ్రీధర్, రమేష్, కుమార్, నాగేశ్వరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా అన్నదానం





**కారేపల్లి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్);** వినాయక చవితి పురస్కరించుకొని కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక బుధవారం మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజు కావడంతో ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు అనంతరం నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును వేలంపాటలో కారేపల్లి గ్రామానికి చెందిన చింత బాలకృష్ణ, రాజేశ్వరి దంపతులు 10,632 రూపాయలకు, అలాగే స్వామివారి పంచ, టవల్ బదావత్ హతిరాం,సోనా దంపతులు 1041 రూపాయలకు గెలుచుకున్నారు. వినాయక చవితి నవరాత్రులకు అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ బాధ్యులు మండేపూడి శ్రీనివాసరావు కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంగారంగా వైభవంగా విఘ్నేశ్వరుడి శోభాయాత్ర జరుగగా, విగ్నేశ్వరుడు గంగమ్మ ఒడికి చేరాడు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ..

## ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం: ఎంపీపీ రేగా కాళిక..

**కరకగూడెం,సెప్టెంబర్ 27(మనం న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాయుధ పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆది గురువుగా, నాయకుడిగా, ప్రజాస్వామ్యవాదిగా, నైతిక విలువలు పాటించి పరిపూర్ణ జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి, కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎంపీపీ రేగా కాళిక అన్నారు.బుధవారం నాడు ఎంపీడీవో సమావేశ మందిరంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా యూనిట్ అధికారులు, సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 వ సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీ నాడు ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలోని గిరిగాం గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించారు. చిన్ననాటి నుండి ఎస్టీ, బీసీ, మైనార్టీల సఖ్యత కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి ఆయనని, తాను ప్రత్యేక రాష్ట్రం కోసమే కాక, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ పాలనను మన్నఅంత ం చేయడానికి ప్రజలలో స్ఫూర్తి నింపి ముందుండి ఉద్యమం నడిపించాడని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణ



గడ్డ కోసం తన వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, పదవులు కోల్పోయి తన కుటుంబానికి ఏమి మిగల్చకుండా ఆస్తిలో 1/3 వంతు ట్రస్ట్ కు ఇచ్చి, త్యాగం చేసిన మహనీయుడని, కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని మనం ప్రజల కోసం చేతనైనంత సేవా కార్యక్రమాలు చేసి ప్రజలతో మమేకమై ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీను, భాస్కర్, 16 పంచాయతీల కార్యదర్శిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూజ్యనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ

## – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

## – జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 (మనంప్రతినిధి):** కొండా లక్ష్మణ్ బాపూజీ పూజ్యనీయులని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆయన సేవలను కొనియాడారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు,దేశ



స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని,అవే విలువలను జీవితాంతం పాటిస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచి, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం,సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేశారని అన్నారు.అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీకి మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య, ఏవో జయరాజు, ఎస్పి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, రాజువర్మ, ఆర్ఐలు రవి, నరసింహారావు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది నివాళులు అర్పించారు.

# కేసీఆర్ వనమాల చిత్రపటాలకు పాలాభిషేకం

## – 8 వందల మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించినందుకు హర్షం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ( మనంప్రతినిధి ):** కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎనిమిది వందల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో, సంతోషంతో మున్సిపాలిటీ రామవరం ఆరవ వార్డులో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో లబ్ధిదారులు బుధవారం సిఎం కెసిఆర్ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, సోమవారం 8 వందల మందికి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే వనమా కు తాము జీవితాంతం రుణపడి ఉంటామని, ఒక్కొక్కరికి 8 లక్షల విలువ చేసే 75 గజాల స్థలం కేటాయించడంతో కృతజ్ఞతగా పాలబిషేకం చేస్తున్నామని లబ్ది దారులు తెలిపారు. 75 గజాల స్థలం పొందిన ప్రతి లబ్బిదారునికి గృహలక్ష్మి ద్వారా ఇండ్లు నిర్మించు కొనుటకొరకు పథకాన్ని అందజేస్తామని ఎంఎల్ ఎ వనమా హామీ ఇవ్వడంతో ఆనందంతో పాలభిషేకం చేయడం జొరిగిందని కాపు సీతా లక్ష్మి అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇది ఒక బిఆర్ ఎస్ పార్టీకే సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ది దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మాజీ మంత్రి తుమ్మలను కలిసిన కొండూరు సుధాకర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 27(మనం న్యూస్) :** దమ్మపేట మండలం గడుగులపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తుమ్మలతో కలిసి ప్రస్తుత రాజకీయాలపై కాసేపు చర్చించారు, తుమ్మల, కొండూరు సుధాకర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉడతలేని అప్పారావు , మందపాటి ముత్తా రెడ్డి , కొత్తూరు కోటేశ్వరరావు , మందపాటి రవీందర్ రెడ్డి , దొడ్డ అములు , దొడ్డ కిషోర్ , దొడ్డ సత్యనారాయణ , బేతపల్లి మాజీ సర్పంచ్ కాసిని వెంకటేశ్వరావు , జివి రమణ ,ధరావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు....

# పిండిప్రోలు నడిమి డొంక వెడల్పు చేసి మరమ్మతులు చేయాలి

## ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు రైతుల వినతి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో నడిమిడొంక రహదారి సక్రమంగా లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లే రైతులు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నామని వర్షాకాలం వస్తే రహదారి కి ఇరువైపులా చెట్లు కమ్ముకొని ఉండడంతో బండ్లు ట్రాక్టర్ కనీసం మనుషులు కూడా వెళ్లే పరిస్థితి లేదని తక్షణమే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రహదారిని మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత రైతులు బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కు రైతులందరూ కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు

# పలు కుటుంబాలకు ఎంపీ నామ, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పరామర్శ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం పాలేరు నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో ఇటీవల చనిపోయిన కమ్మకోమటి మన్మధరావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ మధు తో కలసి పరామర్శించారు. పాపాయిగూడెం లో సర్పంచ్ నామ ప్రసాద్ తల్లి వెంకటరావమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళి అర్పించారు .జూపెడలో సర్పంచ్ లంజపల్లి మోహినమ్మ కుటుంబాన్ని ,తాళ్లచెరువు లో మాజీ ఎంపీటీసీ వాలూరి దామోదర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాపాయిగూడెం లో సర్పంచ్ నామ ప్రసాద్ ఇంటికెళ్లి,వృద్ధాప్యంలో ఉన్న నామ తులశమ్మను , తాళ్లచెరువు లో ఇటీవల చనిపోయిన నారాయణ ఇంటికెళ్లి , కౌశల్యమ్మ ను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ తాతా మధు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న,పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, శింగవరపు నరేష్, చాపలమడుగు సన్నీ, వీసం మురళి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# 30న సత్తుపల్లి కి మంత్రి కేటీఆర్ రాక

## సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కూసంపూడి

**సత్తుపల్లి సెప్టెంబర్ 27(మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 30వ తారీఖున పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ , శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పట్టణ పరిధిలోని కాకర్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , కమిషనర్ కే సుజాత , ఏసీపీ రామానుజం , సీఐ మోహన్ బాబు,పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరప్పనేని బాబి , నరుకుళ్ల శ్రీను, పర్వతనేని వేణు,కోట రాజ్ కుమార్ తదితరులున్నారు....

# ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్, కమిషనర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 27(మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపాలిటీలోని ప్రజల అవసరాలు మేరకు నిర్మించునున్నమినీ స్టేడియం కోసం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో స్థలాన్ని కేటాయించినందుకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కి మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, కమిషనర్ సుజాత ధన్యవాదాలు తెలిపారు. వారితోపాటు వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, పలువురు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు....



## ముజాయితీపురంలో ఆనందోత్సవాలతో ఘనంగా గణేష నిమజ్జనం

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 27( మనం న్యూస్):** మండల పరిధిలోని ముజాయితీపురం గ్రామం లో బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్ఠించిన పార్వతీ పుత్రుని విగ్రహ నిమజ్జన యాత్ర కార్యక్రమం భక్తి పారవశ్యం ఉట్టిపడేలా ఏకరూప కాషాయ వస్త్రాలు ధరించి కార్యక్రమాన్ని నిర్వహించినారు. మేళతాళాలతో డీజే పాటలతో అత్యంత సంబరంగా ముజాయితీపురం మహిళల నృత్యాలతో సూపరులను ఆకట్టుకునే విధంగా కొనసాగిన నిమజ్జన యాత్ర సిరికొండ సైదులు నాగమణి గణేష్ ఉత్సవ కమిటీ నాయకుడు బొజ్జ కొండల్ ఆధ్వర్యంలో వాడవాడలా తిరుగుతూ 'జై బోలో గణేష్ మహారాజ్ అనే నినాదాలతో గ్రామం దద్దరిల్లే విధంగా యువకులు కోలాహాలంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన యాత్రని శాంతియుతంగా కొనసాగించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు శ్రీ గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పాలేరు ఆకేరు లో లో పూర్తి చేసినారు. ఈ సందర్భంగా కమిటీ ప్రముఖ బాధ్యులు సిరికొండ సైదులు మాట్లాడుతూ వినాయక చవితి నుండి నిమజ్జనం వరకు అన్ని విధాలుగా సహకరించిన మాకు అన్ని రకాలుగా ఆర్థికంగా తోడ్పాటు అందించిన పెద్దలందరికీ, మరియు అన్ని రకాలుగా సహకరించిన ముజాయితిపురం యువకులందరికీ, పూజా సమయాలలో సహాయం చేసిన మహిళలందరికీ పేరుపేరునా దన్యవాదాలు తెలియజేశారు



## మాజీ ఎంఎల్‌సి పోట్లకు బ్రెయిన్ స్ట్రోక్

**ఖమ్మం, సెప్టెంబర్ 27(మనం బ్యూరో) :** మాజీ ఎంఎల్‌సి, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావుకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మీటింగ్‌కు వెళ్లిన ఆయన తిరిగి వస్తుండగా స్ట్రోక్‌కు గురయ్యారు. దీంతో ఆయనను ఆపోలో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అందించిన వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. అనంతరం అపోలో ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పోట్ల కొత్తగూడెం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.



## గ్రామ స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కష్టాలు తెచ్చే ప్రభుత్వం కావాలా కష్టాలు దరిచారని ప్రభుత్వం కావాలా ఆలోచించాలని ఆయన అన్నారు పాలేరులో కందాళ ఉపేందర్ రెడ్డిని అఖండ విజయంతో గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కష్టంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా నేనున్నానంటూ ఆదుకుంటూ వస్తున్న మన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రాష్ట్రాల్లో మొదటి గెలుపు పాలేరు నుంచే కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ బోడా మంగీలాల్, స్థానిక సర్పంచ్ నామా ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఏ సురేందర్, డి ఈ సిహెచ్ నాగేశ్వరరావు,,తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్, లైన్ ఇన్స్పెక్టర్ ఎడ్ల ప్రభాకర్, లైన్మెన్ ఉండేటి రవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, తాసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎంపీ ఓ రాజేశ్వరి, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు సర్పంచులు నామ ప్రసాద్, వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి దేవరం దేవేందర్ బండ్ల విజయ సురేష్ బోడ మంచా నాయక్ ఆలస్యం నాగేశ్వరరావు ధరావత్ శ్రీనివాస్ ఎంపీటీసీ లు గుగ్గిళ్ళ అంబేద్కర్ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, ధరావత్ శంకర్ దారావత్ విజయనంద ఉప సర్పంచ్ గోపోజి ఆశీర్వాదం, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, బిఆర్ఎస్ నాయకులు ఆర్మీ రవి, కాశి మల్ల మహేంద్ర నాథ్ తాత రవీందర్, పరికపల్లి చంద్ర శేఖర్, దూదిమెట్ల శ్రీనివాస్, రేపాకుల రవి పసలాది ముత్తయ్య, సిహెచ్ కిరణ్, చామకూరి వెంకట్, చామకూరి శరత్, పిడతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గత కొద్ది రోజుల నుంచి ఉద్యోగులు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం భాధకారం దారుణమని, రేపో మాపో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను చర్చించి వారి కి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం దిశగా మేనిఫెస్టోలో చేర్పిస్తామని కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, మందపాటి ముత్తారెడ్డి, రవీందర్ రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, ధారావత్ నాగరాజు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు మల్లూరు చంద్రశేఖర్, కూలిక పోగు సర్వేశ్వరరావు, అంగన్వాడి ఉద్యోగులు, ఉదయశ్రీ ,సుశీల, రామేశ్వరి ,పద్మ ,జీవమ్మ, కళావతి, పుష్పకుమారి, పార్వతీ, నాగలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు...





## గంగమ్మ ఒడికి గణనాథుడు

(మొదటి పేజీ తరువాయి)

గణేష్ శోభాయాత్రకు దేశంలోనే ఎంతో ప్రత్యేకత ఉందని మంత్రి అన్నారు. కాల్వొడ్డులో వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను ప్రారంభించి ఆయా ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి నామా నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఏఎంసి చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వేంకటేశ్వర రావు, ఆర్జేసి కృష్ణ, స్థంభాద్రి ఉత్సవ కమిటీ ప్రతినిధులు వినోద్ లహోటి, గెంట్యాల విద్యాసాగర్, కన్నం ప్రసన్న కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ప్రయాణికుడికి మెట్రో అధికారులు రుసుం తిరిగి చెల్లించాలి

### ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ

**ఖమ్మం, సెప్టెంబర్ 27(మనం న్యూస్) :** మెట్రో రైల్వే స్టేషన్ లో ఒక వైపు నుండి ఇంకొక వైపు వెళ్లి కాలకృత్యాలు తీసుకోవడంతో టాయిలెట్ సౌకర్యాన్ని ఉపయోగించడం కారణంగా పది రూపాయలు అదనంగా వసూలు చేసిన రుసుం తిరిగి ప్రయాణికుడుకు చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి. లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత తీర్పునిచ్చారు కేసు వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం జిల్లాకు చెందిన న్యాయవాది వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్ ఖమ్మం నుండి కోర్టు విధుల నిమిత్తం హైదరాబాద్ ఎల్బీనగర్ మెట్రో రైల్వే స్టేషన్లో 18/1/2019న ఉదయం 10-15 గంటలకు ఎల్బి నగర్ మెట్రో స్టేషన్లో రైలు ఎక్కడానికి ఎలివేటర్ ద్వారాఎక్కిస్టేషన్ లో ప్రవేశించారు. మెట్రో రైలు ఎక్కేందుకు వెళ్లే తూర్పు వైపు దారిలో టాయిలెట్లు లేకపోవడంతో పడమర వైపు ఉన్న వేరే దారిలో వెళ్లారు. దీని కోసం ఫిర్యాదు దారుడు మెట్రో రైల్వే జారీ చేసిన ట్రావెల్ కార్డ్ నెబ్యులా నంబర్ 101000102254476ను స్వైప్ చేయాల్సి వచ్చింది. ఫిర్యాదు దారుడు మళ్లీ అసలు మార్గానికి తిరిగి వచ్చారు. ఇందు కోసం ఫిర్యాదు దారుడు మళ్లీ ట్రావెల్ కార్డ్ని స్వైప్ చేయాల్సి వచ్చింది. మరియు కేవలం ప్రకృతి కాల్కు హాజరైనందుకు ప్రీపెయిడ్ ట్రావెల్ కార్డ్ నుండి రూ.10/- తీసివేయబడింది. ఫిర్యాదు దారుడు రైలు ఎక్కేందుకు లిఫ్ట్ ఎక్కే దారిలో మరుగుదొడ్లు లేకపోవడంతో ఇది జరిగింది. పిర్యాదు దారు రెండో వైపు మార్గంలో ఉన్న టాయిలెట్లకు వెళ్లడానికి కార్డును స్వైప్ చేయాల్సి వచ్చింది. వినియోగదారుని తప్పు లేకుండా రూ.10/- నా ప్రీపెయిడ్ ట్రావెల్ కార్డ్ నుండి తీసివేయబడింది. రోజూ ఇదే రీతిలో మెట్రో రైలులో ప్రయాణించే పెద్ద సంఖ్యలో ప్రయాణికులకు ఇదే నష్టం వాటిల్లు తోంది అని పిర్యాదు లో పేర్కొన్నారు. ఇరువైపులా మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం మెట్రో రైలు వారు తీవ్ర నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని, కేవలం ప్రకృతి కాల్కు హాజరైనందుకు ప్రయాణికుల నుంచి అదనపు రుసుం వసూలు చేయడం, అసమంజసం, అన్యాయం గా ముందని. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు స్టేషన్లోని ప్రతి మార్గంలో వాష్రూమ్ సౌకర్యం వంటి ప్రాథమిక అవసరాలను అందించాలని కనీసం డిస్ప్లే బోర్డులు స్టేషన్లో పెట్టాలని కనీస సౌకర్యాలు కల్పించడం అన్నది ప్రయాణ మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మెట్రో రైలు సంస్థకు ఉందని పేర్కొన్నారు.ఈ విషయమై ఖమ్మం జిల్లా వినియోగదారుల మండలం కమిషన్లో ఫిర్యాదు చేశారు. మెట్రో రైల్వే స్టేషన్ లో ఒక వైపు నుండి ఇంకొక వైపు వెళ్లి కాలకృత్యాలు తీసుకోవడంతో టాయిలెట్ సౌకర్యాన్ని ఉపయోగించడం కారణంగా పది రూపాయలు అదనంగా వసూలు చేసిన రుసుం తిరిగి ప్రయాణికుడుకు చెల్లించాలని, ప్రయాణికుల సౌకర్యార్థం డిస్ప్లే బోర్డులు పెట్టాలని ఆదేశించారు అదేవిధంగా ప్రయాణికునికి జరిగిన అసౌకర్యానికి 5000 రూపాయలు మరియు కోర్టు ఖర్చుల నిమిత్తం మరో ఐదు వేల రూపాయలు 45 రోజుల్లో చెల్లించాలని కమిషన్ తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారుకు అయిన ఖర్చులు వేదనకు గురి చేసినందుకు, ఫిర్యాదుదారు ఖర్చులకు గాను పది వేల రూపాయలు 45 రోజుల్లోపు చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు మాధవి లత తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారుని తరపున వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్,వీరన్న, కె.శరత్ బాబు న్యాయవాదులు గా ఈ కేసును నమోదు చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ బచ్చు బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 108వ జయంతోత్సవం కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను ఆయన స్మరించుకున్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఅర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం ను సాధించారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్ర బడ్జెట్లో నేతన్నలకు రూ. 500 కోట్లు కేటాయించారని, నేతన్నలకు భీమా పథకం అమలు చేస్తున్నట్లు, అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహర్దశ వచ్చిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి, బొమ్మ రాజేశ్వరరావు, పగడాల నాగరాజు, సంఘం నాయకులు చిలకమర్రి శ్రీనివాస్ బాబు, బెండెం జనార్ధన్, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, సంపత్, శివరామకృష్ణ, సుగుణకర రావు, తదితరులు ఉన్నారు.

# సమసమాజత్త్వం.. ప్రకృతితత్వం..జాషువా కవిత్వం

మతం మంటలు రగిలించి ఛాందసులు చలికాచుకుంటున్న ఈ తరుణంలో, కులం కుంపట్లు పెట్టి కుత్సిత బుద్ధి చూపుతున్న ఈ సమయంలో, పేదవారిని మరింత బిచ్చగాళ్లుగా తయారు చేస్తున్న ఈ పరిస్థితుల్లో, ప్రాంతాల పేర విడగొట్టి పబ్బం గడుపుకుంటున్న ఈ నేపథ్యంలో అబద్ధాల్ని పదే పదే ప్రచారం చేస్తూ నిజమని నమ్మిస్తున్న ఈ గ్లోబెల్స్ యుగంలో మానవత్వం మరచి సాటి మనుషులపైనే మూత్రం విసర్జిస్తున్న మూర్ఖులున్న ఈ వ్యవస్థలో, నడివీధిలో నగ్నంగా స్త్రీమూర్తుల్ని ఊరేగిస్తున్న ఈ నికృష్ణపు మృగాళ్లున్న ఈ సమాజంలో, ప్రతిభకు కూడా కులం రంగులద్దే కుహానా వాదులున్న ఈ దేశంలో, ప్రశ్నిస్తే చంపేస్తామని, ఎదురిస్తే కాల్చేస్తామని, విభేదిస్తే కూల్చేస్తామని బెదిరింపు పురాణాలు వల్లిస్తున్న ఈ భారతంలో ఎప్పుడో సుమారు వందేడ్ల నాటి కవిత్వం గురించి, అది రాసిన వ్యక్తిని గురించి మాట్లాడుకోవడమంటే, దాని అవసరతను గుర్తించడం ఎందుకై ఉంటుంది. ఆ కవిత్వంలో ఏముండుంటుంది. నేటికి సజీవంగా వేళ్ళూనుకుపోయిన కులం, మతం, పేదరికం, దోపిడీతత్వం, అంటరానితనం, స్త్రీలపై హింసలు, బాలలపై దాడులు, మారణహోమాలు, ప్రకృతి విధ్వంసం, అవమానాల, ఈసడింపుల తాలూకూ గాయాలు ఇంకా పచ్చిగా సలుపుతూనే ఉన్నాయి. అందుకే మనం ఈనాటికీ జాషువా కవిత్వాన్ని అవలోకనం చేసుకోవాలి. ఆయన ఏనాడో రాసిన ఒక పద్యం నేటి పరిస్థితులకు చక్కటి దర్పణం.

మత కలహాప దేశమున మానవరక్తంబు ద్రావుచున్నదీ
క్షితి శమియింప లేదిపుడు దీర్ఘ విదాహ మికెంతకాల మీ
వితముగ మిన్నకుండెదవు బెల్లముగొట్టిన రాయివోలె నె
న్ని తరములీ యనూహ్య సరణిన్నడిపించెదవో ప్రపంచమున్
(కొత్తలోకం నుండి)

సరిగ్గా నేడు మతం ముసుగులో జరుగుతున్న ఘోరమైన క్రూరదాడుల్ని రక్తపుటేరుల్ని చూస్తూ కూడా ఈ సమాజం ఎందుకు మిన్నుకుంటుందో అంతుచిక్కట్లేదని జాషువా గారు వాపోతున్నారు.

తను కూడా మతం వల్ల ఎంతకలత చెందాడో చెప్తున్నాడు ఈ పద్యంలో...

ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి
యినుప గజ్జెల తల్లి జీవనము సేయు
గసరి బుసగొట్టు నాతని గాలిసోక
నాల్గుపడగల హైందవ నాగరాజు

అంటూ మతం నాలుగు పడగలతో తన అంటరాని జాతిపై, తన పేదరికంపై కనీసం తన గాలిసోకినా బుసలు కొడుతోందని కుమిలిపోతున్నాడు. వారి తల్లిదండ్రులు కులాంతర వివాహం మతాంతర వివాహం చేసుకుంటే రెండు వైపుల నుండి అవమానాలు, చీత్కారాలు, వెలివేతలు జాషువా ఎదుర్కొన్నాడు. అంతేగాదు కవిత్వంలో కూడా కులముంటుందని జాషువాకి ఈ క్రింది సంఘటనలు ఎదురయ్యేంతవరకు తెలియదు ఆ గేయాల్ని పద్యంగా ఎంత హృద్యంగా చెప్పాడో చూద్దాం.

నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి రూపరే
ఖా కమనీయ వైఖరులు గాంచి 'భళీ, భళీ' యన్నవాడే మీ
దేకులమన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో
బాగున గ్రుమ్మినట్లగును పార్థివచంద్ర వచింపసిగ్గుగన్

అనాడు జాషువా ప్రతిభా పాండిత్యాల్ని మెచ్చుకున్నట్లే మెచ్చుకొని కులం పేరు చెప్పగానే దూరంగా లేచిపోయారట ఎంత దారుణం ఆయనకు గుండెలో బాకులు గుచ్చుకున్న బాధ వర్ణణాతీతం



ఇలాంటివెన్నో అవమానాలతో సావాసం చేశాడు జాషువాగారు. చతుర్వర్ణ వ్యవస్థను తప్పుబట్టాడు, పంచముడు ఎవరు అని అడుగుతున్నాడు. ఇప్పటికీ దానికి సమాధానమే లేదు.

అందుకే జాషువా కవిత్వాన్ని చదువాలంటే సున్నితమైన, ఆర్ధ్రమైన మనసులుండాలంటాడు.

నాదు కన్నీటి కథ
సమన్వయము సేయ
నార్ద్ర హృదయంబు గూడ
కొంతవసరంబు

అంటున్నాడు అందుకే జాషువా రచనల్ని, జీవితాన్ని వేరు చేసి చూడలేం.

వడగాడ్పు నా జీవితమైతే
వెన్నెల నా కవిత్వం అన్నాడు

ఈ పంచముని కష్టం లేకపోతే పంటలు లేవు. తినడానికి తిండిలేదు. అయినాగాని ఎందుకో ఈ సమాజం వారిని చిన్నచూపు చూస్తుంది. మన దేశంలో

పాముకు పాలు చీమకు పంచదార
మేపుకొనుచున్న కర్మభూమి జనించు
ప్రక్తనంబైన ధర్మదేవతకు గూడా
నులికి పడు జబ్బుగలదు వీడున్నచోట

నిజంగా ఈ జాతిజనులు ఎంత నిజాయితీగా ఉన్న, బండెడు కష్టం చేస్తున్నా, ఒక్కడు గూడా సమానంగా చూడరు ఆ ధర్మదేవత కూడా ఉలిక్కి పడుతుందట ఈ పంచమున్ని చూస్తే పాములు కరుస్తాయి, అయినా పాలుపోస్తాం, మానవత్వం చూపాల్సిన మనిషిపై విషం చిమ్ముతాం ఇదండీ నేటి సమాజం.

ఇకపోతే జాషువా కవిత్వంలో అందమైన ప్రకృతి పరవశంతో ఆయన అక్షరాల్లో ఒదిగిపోయింది. వెన్నెలలాంటి కవిత్వం కురిపించాడు. శిశువు చేష్టల్ని ఒడుపుగా వర్ణించాడు. గిజిగాడు, సాలీడులను హృద్యంగా గుండెలకత్తుకున్నాడు. శిల్పి చాతుర్యాన్ని తనివితీరా వర్ణించాడు. నిజంగా జాషువా ఒక గొప్ప ప్రకృతి ప్రేమికుడు. శిశువు గురించి ఇలా...

భాషరాదు వట్టిపాలు మాత్రమే త్రాగు
నిద్రవోవు లేచి నిలువలేడు
ఎవరెరుంగరితని దేదేశమోగాని
మొన్న మొన్న నెలకు మొలచినాడు

నిజంగా ఏడ్చి మరీ సేవలు చేయించుకుంటాడు. శిశువు చాలా సునిశిత పరిశీలన ఉంది ఇందులో. ఇక గిజిగాని గూర్చిచూస్తే మనం ఆయన కవిత్వానికి మోకరిల్లుతాం.

అందమున నీకు నీడగు నందగాడు
గృహ నిర్మాణమున నిన్ను గెలుచువాడు
వైభవంబున బోలు దేవతల జేడు
లేడురా గిజిగా! మొనగాడవోయి

పక్షుల్లో, గూడును అల్లడంలో ఎంత మొనగాడో చూస్తే సూక్ష్మ పరిశీలన, ప్రకృతి లాలన, కనిపిస్తాయి. ఎంత పెద్ద ఇంజనీర్కైనా సాధ్యం కాదు, ఆ భవన నిర్మాణ (గూడు) చాతుర్యం అద్భుత వర్ణన.

సాలీడును గురించి అద్భుత పద్యం...

నీలోనూలు తయారుజేయు మరగానీ, ప్రత్తిరాట్నంబుగా
నీ లేదీశ్వర శక్తి నీ కడుపులోనే లీనమై యుండునో
యే లీలన్ రచయింతవీ జిలుగునూ, లీపట్టు పుట్టంబులో
సాలీడా నిను మోసగాడవని విశ్వంబేల ఘోషించెడిన్

నిజంగా మనం ఆ మాటల్ని పరికిస్తే ఎన్నో వింతలు గోచరిస్తాయి. ఏ యంత్రం గూడా అంత అందంగా అల్లలేదేమో అంటున్నాడు కవి. ఇది జాషువ కవన చాతుర్యం. అందుకే కవికి మరణం లేదంటాడు, కవిత్వం అజరామరమంటాడు, కవిని కన్న గర్భం ధన్యమైందంటాడు.

రాజు మరణించె నొకతార రాలిపోయె
కవియు మరణించె నొకతార గగనమెక్కె
రాజు జీవించు రాతి విగ్రహములందు
సుకవి జీవించు ప్రజల నాలుకలయందు

అంటున్నాడు.

దేశభక్తి, కరుణ, జాలి, ప్రేమ, భూతదయ, ప్రకృతి ఆరాధన, మానవతా విలువలు, సమసమాజ స్థాపన, స్త్రీల సమానత్వం, పేదరికం, అంటరానితనంపై తిరుగుబాటు ఈయన కవిత్వంలో పుష్కలంగా ఉన్నాయి. ఆయన కవితల్లో సామాజికాంశం తొణికిసలాడుతుంది. పదాల వాడుకతో ప్రకృతే పులకిస్తుంది. నాకు కులం లేదంటాడు.

కులమతాలు గీసుకున్న గీతాల జొచ్చి / పంజరాన కట్టుబడను నేను అంటాడు. నిఖిలలోకమెట్లు నిర్ణయించిన గాని తిరుగులేదు విశ్వనరుడ నేనంటున్నాడు. జాషువా అలా అనడం ద్వారా నేటికి మనందరికీ ఆదర్శప్రాయుడయ్యాడు.

**(నేడు జాషువా జయంతి సందర్భంగా...)**

**– కోండ్రు బ్రహ్మం, ఖమ్మం.**
**సెల్ : 9949459409**

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిపించేందుకు ఏర్పాట్లు చేయండి : కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 (మనంప్రతినిధి):** గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛసంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు భక్తులు జిల్లా యంత్రాంగం సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు.9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారని, తదుపరి గణనాథుడు గంగమ్మ వడికి చేర్చుతున్నారని చెప్పారు. నిమజ్జన ప్రాంతాలలో బారికేండిగ్ దాటి భక్తులు రావొద్దని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. గజ ఈతగాళ్ళు, పడవలు, లాంచీలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఇతర జిల్లాల నుండి కూడా నిమజ్జనానికి గణనాథులు వచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జన కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యంత్రాంగం సూచించిన ప్రదేశాలలలో మాత్రమే నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. నిమజ్జన పరిసరాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని చెప్పారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఎలాంటి సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సర్వమత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా శ్రమదానం

**భద్రాచలం ,సెప్టెంబర్ 27( మనం న్యూస్ ):** పర్యాటకులను కనువిందు చేసే ప్రకృతి అందాలు, దేవాలయాలు మన జిల్లాలో ఎన్నో ఉన్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాచలం దేవస్థానం వద్ద పర్యాటకశాఖ, డిఆర్డీఓ, గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో శ్రమదానం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మానవహారం, దేవస్థానం నుండి జూనియర్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విహారయాత్రలు మానసిక ప్రేరణను పెంచుతాయని చెప్పారు. విహారయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు మానసిక ప్రేరణ పెంచడంతో పాటు చరిత్రపై అవగాహన కలుగుతుందని అన్నారు. జిల్లాలో అధ్భుతమైన చారిత్రక సంపద వుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతినీ తెలుసుకోవాలన్నారు. జిల్లాలో భద్రాచలం దేవస్థానం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాజెక్టు, జింకల పార్కు, పెద్దమ్మతల్లి దేవాలయం, నవభారత్ లో వెంకటేశ్వర స్వామి దేవాలయం, అన్నపురెడ్డిపల్లిలో బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అక్కడే శివాలయం, అశ్వారావుపేటలో గుబ్బల మంగమ్మ గుడి వంటి ఎన్నో దర్శనీయ స్థలాలున్నట్లు చెప్పారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరము ఒక్కొక్క సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం 'టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్మెంట్' అనే అంశంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి రమాకాంత్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.